క్లుప్తంగా

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సైబర్ క్రైమ్ సీఐ రవి

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై షీటీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ సీఐ రవి, ఎస్ఐ రవీందర్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. డ్రగ్స్, గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదే విధంగా పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ పాండు నాయక్, హెడ్ కానిస్టేబుల్ ఎల్లారెడ్డి, ప్రిన్సిపల్ పెరుమాళ్ల యాదయ్య, యల్లయ్య, గోపయ్య, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

7న అక్షర సంక్రాంతి సంబరాలు

సూర్యాపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్‌బండ్ వద్ద ఈనెల 7న (ఆదివారం) అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్షర సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఫౌండర్, చైర్మన్ యాస రాంకుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని అక్షర ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంబరాల్లో ముగ్గుల పోటీలు, కోలాటం, గాలిపటాలు ఎగురవేయుట వంటి పోటీలు, చిన్నారులకు రేగిపళ్ల పోయుట, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. వివరాలకు 7036259911ను సంప్రదించాలని కోరారు. సమావేశంలో ఫౌండేషన్ అధ్యక్షుడు ఉప్పు నాగయ్య, నరాల తిరుమల్‌రెడ్డి, రుద్రంగి కాళిదాసు, కందాట వెంకట్‌రెడ్డి, బత్తుల ఉపేందర్, సైదులు, వెంకన్న, బాషా, ఉపేంద్రాచారి, పాపయ్య ఉన్నారు.

పాస్టర్లపై అసత్య ప్రచారం తగదు



సమావేశంలో మాట్లాడుతున్న దానియేల్

భానుపురి (సూర్యాపేట) : క్రిస్మస్ సందర్భంగా దుస్తుల పంపిణీ, ప్రేమవిందు కార్యక్రమాన్ని చేపట్టిన సూర్యాపేట ఫిస్ట్ కమిటీపై కొందరు పాస్టర్లు అసత్య ప్రచారం చేయడం తగదని సూర్యాపేట ఫిస్ట్ కమిటీ అధ్యక్షుడు పుల్లూరి దానియేల్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్ద పాస్టర్లుగా చెప్పుకుంటూ కొందరు కావాలని తమ కమిటీపై బురద చల్లుతున్నారని అన్నారు. గతంలో అవినీతికి పాల్పడిన వారే ప్రస్తుతం తమపై ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సభ్యులు సల్మాన్ లింగనాయక్, మచ్చ ఏసుపాదం, బొడ్డు ముత్తాయి, బొక్కల రమేష్, రాజు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం మహిళలు కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో వచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



క్రీడలను ప్రారంభిస్తున్న సర్పంచ్ ఉపేందర్

మద్దిరాల : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని సర్పంచ్ బర్పటి ఉపేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్డిగూడెంలో గుండాల లింగయ్య జ్ఞాపకార్థం అతడి కుమారులు గుండాల మహేష్, గుండాల సుమన్ క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్ని పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాతి రమేష్, గ్రామశాఖ అధ్యక్షుడు దగ్గుల మల్లయ్య, గుండాల చంద్రయ్య, ఆలిశెట్టి సోమయ్య, దుగ్యాల కిషన్‌రావు, కిరణ్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

- ఎమ్మెల్యే మందుల సామేలు



అర్వపల్లి : తిమ్మాపురం గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేలు

అర్వపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఎన్నికల హామీ మేరకు ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసి తీరుతామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం జరిగిన ప్రజా పాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో రద్దయిన బస్సులను తిరిగి పునరుద్ధరించాలని సభకు వచ్చిన సూర్యాపేట ఆర్టీసీ డీఎంను కోరారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రోడ్ల సౌకర్యం కల్పించాలని పీఆర్ ఈఈకి సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, డీఆర్‌డీఓ కిరణ్‌కుమార్, డీఏఓ రామారావునాయక్, డీఎస్పీ నాగభూషణం, డీసీసీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, దరూరి యోగానందచారి, తహసీల్దార్ శ్రీనివాసులు, సర్పంచ్ సురేష్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జీడి వీరస్వామి, కార్యదర్శి నవీన్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

పెన్‌పహాడ్ : రాష్ట్రంలో అన్ని వర్గాలను అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చెట్లముకుందాపురంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో అర్హులైన ప్రతిఒక్కరికీ ఆరు గ్యారంటీల ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేయాలనే లక్ష్యంతో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్కరికీ పథకాలను వర్తింపజేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా మండల పరిధిలోని మాచారం, గాజులమల్కాపురం, మొర్సకుంటతండా గ్రామాల్లో మండల ప్రత్యేక అధికారులు రాంపతి, రమేష్ గ్రామసభల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కొప్పుల వేణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఏఓ కృష్ణ సందీప్, విద్యుత్ ఏఈ పావని, ఏపీఓ రవి, ఏపీఎం అజయ్‌నాయక్, సర్పంచ్‌లు బొల్లక సైదమ్మ, బండి ధనమ్మ, రాయిరాల శోభారాణి, వెంకన్న, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఆత్మకూర్ (ఎస్) : అర్హులందరికీ అభయహస్తం గ్యారంటీ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కోటినాయక్‌తండాలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలుపుకునే పార్టీ అన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో అర్హులకు పథకాలు అందేలా కృషి చేస్తానని, ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడతానన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ మల్సూర్‌నాయక్, సర్పంచ్ మంగ, మాజీ జెడ్పీటీసీ జాటోతు రాజేష్‌నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

చివ్వెంల: ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని మండల తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ ఎల్.లక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మున్యానాయక్ తండా, లక్ష్మణ్‌నాయక్‌తండా, పులి తండాలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఝాన్సీ, ఎంపీఓ టి.గోపి, ఏపీఎం రాంబాబు, ఏఓ ఆశాకుమారి, పశువైద్యాధికారి సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

తిరుమలగిరి (తుంగతుర్తి) : ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ గిలకత్తుల ప్రియలతారాము గౌడ్ కోరారు. శుక్రవారం 15వ వార్డులో నిర్వహించిన ప్రజా పాలన సభలో ఆమె పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ బత్తుల శ్రీను, మాజీ వైస్ ఎంపీపీ సుంకరి జనార్దన్, సలీమ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కౌన్సిలర్ ప్రియలతారాము గౌడ్



చివ్వెంల : లక్ష్మణ్‌నాయక్ తండాలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



ఆత్మకూర్ (ఎస్) : దరఖాస్తులు స్వీకరిస్తున్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి, ఎంపీడీఓ మల్సూర్

అయోధ్య రామాలయ అక్షింతల పంపిణీ



భానుపురి (సూర్యాపేట) : అక్షింతల పంపిణీలో పాల్గొన్న భక్తులు



నూతనకల్ : అక్షింతల పంపిణీలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలోని 47వ వార్డులో శుక్రవారం అయోధ్య రామాలయ అక్షింతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఇంటింటికి పంపిణీ చేస్తున్న అక్షింతలను ఈనెల 22న పూజించి తలపై చల్లుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం పండగ వాతావరణంగా జరుగుతున్నందున ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో కొండ్ల శ్రీనివాస్, తెల్ల వెంకటేశ్వర్లు, నూనె యుగంధర్, గుండా రమేష్, మిట్టపల్లి రాంబాబు, మధు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలో అయోధ్య సీతారాముల అక్షింతలను ఊరేగించి శుక్రవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. తొలుత స్థానిక శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో అక్షింతలకు పూజలు చేసి అనంతరం స్వామి అక్షింతలు, కరపత్రాలు, అయోధ్య రాముడి ఆలయ ఫొటోలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, ఆంజనేయ స్వామి మాలధారులు జిన్న అశ్విన్‌కుమార్, కనుకు భద్రి తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంలో అయోధ్య రామ మందిర అక్షింత పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అక్షింతలను శంభులింగేశ్వర స్వామి ఆలయం నుంచి ఊరేగించి ప్రతిఇంటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమమల్లారెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ దేవిరెడ్డి నర్సిరెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కాప రవికుమార్, చురుకంటి చంద్రారెడ్డి, బద్దం వెంకట్‌రెడ్డి, ఉప్పుల రాజలింగం, యాస శ్రీనివాస్‌రెడ్డి, మద్ది సంజీవరెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దళిత బంధు లబ్ధిదారుల ఆందోళన



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న దళిత బంధు లబ్ధిదారులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : దళిత బంధు పథకంలో ఏజెన్సీ నిర్వాహకులు తమను మోసం చేశారని, తమ దగ్గర నుంచి తీసుకున్న డబ్బులు తమకు ఇప్పించి న్యాయం చేయాలని కోరుతూ మండలంలో పథకానికి ఎంపికైన పలువురు లబ్దిదారులు శుక్రవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సుమారు 100మంది లబ్దిదారులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీఓ ఉమేష్‌చారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో దళిత బంధు పైలట్ ప్రాజెక్టులో భారీ దోపిడీ జరిగిందని, తిరుమలగిరి, తొండ, తాటిపాముల, మాలిపురం, జలాల్‌పురం, మామిడాలకు చెందిన పలువురు బాధితులు వాపోయారు. నకిలీ ఏజెన్సీ నిర్వాహకులు జీఎస్టీ పేరుతో ఒక్కొక్కరి వద్ద రూ.4లక్షల నుంచి రూ.5లక్షలు కాజేశారని, పూర్తిగా సరుకులు ఇవ్వలేదని వాపోయారు. గేదెలు, గొర్రెలు, ఏజెన్సీ నిర్వాహకులు సగం కూడా ఇవ్వలేదని వాపోయారు. ఈ అవినీతి, అక్రమాలపై కలెక్టర్ కార్యాలయంలో, ఎంపీడీఓ కార్యాలయంలో గతంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్‌కు ఫోన్‌లో బాధితులు ఫిర్యాదు చేయగా దీనిపై పూర్తి విచారణ జరిపి న్యాయం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో లబ్దిదారులు కందుకూరి కుమారస్వామి, కోక సరిత, యాదమ్మ, ప్రభుకుమార్, వెంకన్న, యాదగిరి, బాలకృష్ణ, సైదులు, జలగం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి



నూతనకల్ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

మద్దిరాల : ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలను వెంటనే చేపట్టాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని గోరెంట్ల ప్రభుత్వ పాఠశాలలో సంఘం నాయకులతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించి మాట్లాడారు. పాఠశాలల్లో స్కావెంజర్లను వెంటనే నియమించాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం చిలక శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కోడెపాక మల్లిఖార్జున్, పానుగోతు యాదగిరి, గడగోజు మధుకుమార్, గన్నా రాజీవ్, నాగయ్య, శ్రీదేవి, గోవర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నూతనకల్ : మండల కేంద్రంలో శుక్రవారం టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల విద్యాధికారి రాములునాయక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు రాచకొండ బోసుబాబు, మండల ప్రధాన కార్యదర్శి రుద్రం మహేందర్, తూముల హన్మంతరావు, విద్యాసాగర్, మల్లయ్య, నజీముద్దిన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు



మద్దిరాలలో..

తుంగతుర్తి : మండల కేంద్రంలో శుక్రవారం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో టీపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీఓ శ్రీనాథ్ పాల్గొని మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు సంతోష్, పుల్లయ్య, సంపత్‌రావు, సత్యనారాయణ, యాదగిరి, సుధాకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, దాసు, లింగయ్య, కృష్ణారెడ్డి, రాజయ్య, సుధాకర్, యాకయ్య, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

- ఎమ్మెల్యే మందుల సామేలు

మద్దిరాల : గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా మండలంలో నూతన స్తంభాలను ఏర్పాటు చేసి లూజ్ లేన్ల సమస్య లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. గుమ్మడవెల్లి గ్రామంలో స్వచ్ఛభారత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మరుగుదొడ్ల బిల్లులను కాజేసినట్టు తన దృష్టికి వచ్చిందని, వారం రోజుల్లో ఆ సమస్యను పరిష్కరించాలని అధికారులను హెచ్చరించారు. మండలానికి వచ్చిన ఎమ్మెల్యేకు కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఇంటర్, డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, జెడ్పీటీసీ కన్న సురాంభ వీరన్నగౌడ్, ఎంపీడీఓ సరోజ, ఎంపీటీసీ ముక్కాల అవిలమల్లు, మార్త అనిత కృష్ణమూర్తి, శిరంశెట్టి వెంకన్న, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీఓ రాజేష్, ఏపీఓ గుండు వెంకన్న, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

నూతనకల్ : గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేసేది అధికారులు, ప్రజాప్రతినిధులని అన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ చేర్చడంలో క్రియాశీలక పాత్ర పోషించే ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని ఆయన కోరారు. సమావేశంలో జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఇందిరా, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు

అర్వపల్లి : సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విషయాలను పోస్ట్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట డీఎస్పీ పి.నాగభూషణం హెచ్చరించారు. శుక్రవారం అర్వపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో రాజకీయ పార్టీలకు సంబంధించి నమోదైన రెండు కేసులు సోషల్ మీడియాలో రెచ్చగొట్టె పోస్టింగ్‌లు పెట్టడం వల్లనే జరిగినట్లు పోలీస్ శాఖ నిర్ధారించినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా ఇష్టమొచ్చినట్లు పోస్టులు పెడితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే పోస్టులు పెట్టినవారిపై, గ్రూప్ అడ్మిన్లపై కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపా రు. ఆయన వెంట అర్వపల్లి ఎస్ఐ బి.అంజిరెడ్డి ఉన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ నాగభూషణం

విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆత్మకూరు (ఎస్) : తిరుమలగిరిలో ఈనెల 7న నిర్వహించే టీఎస్ యూటీఎఫ్ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కోశాధికారి గుండ్ల వెంకటయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పాతర్లపహాడ్ జెడ్పీహెచ్ఎస్‌లో సంఘం మండల నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల విద్యాధికారి ధారాసింగ్, కాంప్లెక్స్ హెచ్ఎం బి.వెంకటయ్యలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడారు. సమావేశానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు పి.కరుణాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిలక రమేష్, రామచంద్రయ్య, నవీన్‌రెడ్డి, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

నేడు శ్రీదేవనాథ జీయర్ స్వామి రాక

భానుపురి (సూర్యాపేట): ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా జిల్లాలలో పర్యటిస్తున్న త్రిదండి దేవనాథ జీయర్ స్వామి శనివారం సాయంత్రం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం, ఆదివారం ఉదయం 7గంటలకు శ్రీవేణుగోపాలస్వామి ఆలయానికి రానున్నారని ఆయా ఆలయాల ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు, మురళీధరాచార్యు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి పూర్ణకుంభంతో స్వాగతం అనంతరం స్వామివారి మంగళ శాసనాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ పవిత్రమైన ధనుర్మాసంలో ఆలయాలను దర్శిస్తే శుభప్రదమని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి మంగళ శాసనములు స్వీకరించాలని కోరారు.

ఎమ్మెల్యే చొరవతో తీరిన సమస్య

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం గ్రామంలోని మురుగు నీరు కొంతకాలంగా గ్రామశివారులో గల భూముల్లోకి చేరడంతో పలువురు రైతులకు చెందిన 30ఎకరాల పట్టా భూములను పంటలు వేయకుండా ఖాళీగా ఉంచుతున్నారు. దీంతో వారు చేసేదిలేక 15ఏళ్లుగా ఆ భూములను సాగుచేయకుండా వదిలేశారు. సదరు రైతులు పలుమార్లు ఈ విషయాన్ని మండల, జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనేక సార్లు ఆందోళన కార్యక్రమాలు కూడా చేపట్టారు. కాని ఈ సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. గత డిసెంబర్ 22న అర్వపల్లిలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే మందుల సామేలు హాజరు కాగా రైతులు వచ్చి ఎమ్మెల్యేకు సమస్యను విన్నవించారు. ఆయన వెంటనే రైతులతో కలిసి మురుగునీరు నిలిచిన పొలాలను పరిశీలించారు. వెంటనే కలెక్టర్‌కు ఫోన్‌చేసి విషయాన్ని తెలిపారు. దీంతో కలెక్టర్ తహసీల్దార్ శ్రీనివాసులును, కార్యదర్శి నెహ్రూనాయక్‌ను అక్కడికి పంపి హైవే వెంట మూసీ నది వరకు 250మీటర్ల మేర కాలువను తవ్వించి అవసరమైన చోట సిమెంట్ గూనలు వేయించి మురుగునీటిని మళ్లించజేశారు. ఈ సందర్భంగా కాల్వను శుక్రవారం ఎమ్మెల్యే సామేల్ పరిశీలించారు. తమ ఇబ్బందులను గుర్తించి చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే సామేలు, కాలువ నిర్మాణం కోసం వెంటనే నిధులు మంజూరు చేసిన కలెక్టర్‌కు, ఎంపీటీసీ నర్సింగ నాగమ్మశ్రీనివాస్‌గౌడ్, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించాలని ఎంఈఓ బి.బాలునాయక్ కోరారు. శుక్రవారం మండలంలోని తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌లో జరిగిన ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచడానికి కృషిచేయాలన్నారు. సమావేశంలో మండల నోడల్ అధికారి డి.యల్లయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం చాంప్లానాయక్, ఆర్‌పీలు వి.సైదులు, సీహెచ్.నాగరాజు, సీఆర్‌పీ వెంకట్‌రెడ్డి, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఓ బాలునాయక్

టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక




సీనయ్య, అధ్యక్షుడు



వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో టీఎస్‌యూటీఎఫ్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కాకి సీనయ్య, ఉపాధ్యక్షుడిగా డి.బాలాజీ, ప్రధాన కార్యదర్శిగా నోముల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా చొల్లేటి వెంకటేశ్వర్లు, మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎస్.విజిత, కార్యవర్గ సభ్యులుగా జటంగి లింగస్వామి, అశోక్, వెంకన్నను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సోంబాబు, వీరస్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న నూకల జగన్‌రెడ్డి

మద్దిరాల : మండలంలోని మామిండ్లమడవ గ్రామానికి చెందిన దొడ్డ సరేందర్‌రెడ్డి, గుగులోతు జయమ్మ నాగేష్, అంగోత్ వెంకన్న బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నూకల జగన్‌రెడ్డి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్త కృష్ణమూర్తి, గ్రామ అధ్యక్షుడు వాసంపెల్లి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ పద్మ వీరన్న, భిక్షం, వెంకన్న, రవి, వాసు ఉన్నారు.

సభను విజయవంతం చేయాలి

నాగారం : శాలిగౌరారం మండలంలోని గురజాలలో ఈనెల 7న నిర్వహించే పనికెర లింగయ్య ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వరికుప్పల వెంకన్న కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట మద్దికాయల అశోక్, రవి ఉన్నారు.

కరపత్రాల విడుదల

అర్వపల్లి : శాలిగౌరారం మండలంలోని గురజాలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు దివంగత పనికెర లింగయ్య ప్రథమ వర్ధంతి సభను ఈనెల 7న నిర్వహించనున్నారు. ఈ సభకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం అర్వపల్లిలో ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ డివిజన్ ఇన్‌చార్జి ఈదురు వీరపాపయ్య, వెంకట్, చింటు, నర్సయ్య ఉన్నారు.

మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడిగా రాజయ్య



రాజయ్యను సన్మానిస్తున్న నాయకులు

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలోని జగ్జీవన్ రావ్ భవనంలో మహాజన సోషలిస్టు పార్టీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడిగా యాతాకుల రాజన్నమాదిగతో పాటు కమిటీని ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ తురుగంటి అంజయ్యమాదిగ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధికార ప్రతినిధిగా ఏపూరి రాజు, ఉపాధ్యక్షుడిగా పాల్వాయి బాలయ్య, ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి అంజయ్య, దాసరి వెంకన్న, కార్యదర్శులుగా పుట్టల మల్లేష్, కందుకూరి శ్రీనివాస్, బచ్చలకూరి ప్రసాద్, బొడ్డు కుటుంబారావు, ప్రచార కార్యదర్శిగా దైవ వెంకన్న, అంజయ్య, చంద్రయ్య, వెంకటేశ్వర్లు, రవి, సహాయ కార్యదర్శిగా వెంకటిని ఎన్నుకున్నట్లు తెలిపారు. సమావేశంలో గుద్దేటి యల్లయ్య, రవి, వినయ్, శ్రీరాములు, సావిత్ర, నాగేశ్వరి, వీరస్వామి, సైదులు తదితరులు పాల్గొన్నారు.